# త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక

- కొత్తగూడెం లో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి రండి
- సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం
- డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు
- పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 18, ప్రజాజ్యోతి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 19 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 5

- మారేడుమిల్లి అరణ్యంలో మంగళవారం ఎదురు కాల్పులు
- ఆరుగురు మావోయిస్టులు మృతి
- ఎన్కౌంటర్ లో మట్టుపడ్డ మావోయిస్టు టాప్ లీడర్ హిడ్మా
- అతని మృతితో మావోయిస్టు దళాల్లో నాయకత్వ శూన్యం?
- ఆపరేషన్ కగార్ తర్వాత అబూజ్ మాడ్ లో పటాలు మారుతున్న సూచనలు
- భద్రతా దళాల కొత్త వ్యూహాలకు ఇది పెద్ద విజయ సంకేతం
- దశాబ్దాల ఘర్షణకు ఇవాళ ఎన్కౌంటర్ మలుపు ఘట్టం..



# 'హిడ్మా' లేని... దండకారణ్యం

2 లో..



దండకారణ్య అరణ్యాలు హిడ్మా నీడలో దశాబ్దాలుగా వణికాయి. కానీ మంగళవారం జరిగిన ఎన్కౌంటర్ తో ఆ అడవుల్లో నాయకత్వ శూన్యం స్పష్టమైంది. గెరిల్లా యుద్ధానికి రూపకర్తగా, మావోయిస్టు కమాండ్ కు ఆధారస్తంభంగా ఉన్న హిడ్మా మృతి.. ఆ ఉద్యమానికి వ్యూహాత్మక దెబ్బగా మారింది. ఇప్పటికే ఆపరేషన్ కగార్ ఒత్తిడి పెంచగా, కీలక నేతను కోల్పోవడం దండకారణ్యంలో మావోయిస్టు ప్రభావం మరింత బలహీనమవుతున్న సంకేతం. దీంతో అడవుల్లో దశాబ్దాలుగా సాగుతున్న మావోయిస్టు ఉద్యమం ఇక ముగింపు దశకు చేరుకోనుంది. ఛత్తీస్‌గఢ్–తెలంగాణ–ఆంధ్ర సరిహద్దులను కలుపుకుని విస్తరించిన దండకారణ్య అరణ్యం మంగళవారం ఉదయం ఈ కీలక అధ్యాయానికి సాక్ష్యం చెప్పింది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన గ్రామ సేవకుడు- కూరాకుల వెంకన్న

పాల్వంచ (టౌన్), నవంబర్ 18 (ప్రజాజ్యోతి): పాల్వంచ నుండీ సూరారం, పాండురంగాపురం గ్రామ పంచాయతీ లకు ప్రధాన రహదారి, గత కొద్ది నెలలుగా డంపింగ్ యార్డ్ గా మారుతున్న రహదారిని పలుమాలు ప్రజా జ్యోతి పత్రికలో కథనం ప్రచురించగా, వచ్చిన కథనాన్ని చూసిన కొత్త సూరారం చెందిన కూరాకుల వెంకన్న స్పందించి తన సొంత ఖర్చులతో రోడ్డుకు విరువైపులా ఉన్నటువంటి చెత్తను తొలగించి కందకాన్ని ఏర్పాటు చేశారు. ఈ యొక్క పనిలోనే కాకుండా నిత్యం గ్రామంలో ఉన్నటువంటి సమస్యలపై

మిగతా 2 లో...







ప్రజాజ్యోతి

22 Oct 2025 - Page 1

డంపింగ్ యార్డు_గా మారుతున్న

ప్రధాన రహదారి

ఫారెస్ట్ అధికారుల అనుమతులతోనా.....?

మున్సిపాల్ అధికారుల నిర్లక్ష్యం.....?

- ప్రయాణీకులకు తీవ్ర దుర్వాసన, కాలుష్య భయం.

మిగతా 2 లో...

## ఖైదీల ఉపాధికి ప్రత్యేక చర్యలు

- రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా



ఇల్లెందు, నవంబర్ 18, ప్రజాజ్యోతి: ఖైదీల ఉపాధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా తెలిపారు. మంగళవారం ఇల్లెందు సబ్ జైలు ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సబ్ జైల్ లోని ఖైదీలతో మాట్లాడిన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఖైదీల మానసికం కోసం, స్వయం ఉపాధి కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని తెలిపారు. ఖైదీలకు సాంకేతిక విద్యలు, తేనెటీగల పెంపకం, కార్పెంటరింగ్ శిక్షణ వంటి వాటిలో శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. సత్ప్రవర్తన కలిగిన 213 మంది ఖైదీలను విడుదల చేసినట్లు అందులో 35 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 31 పెట్రోల్ బంకుల్లో

మిగతా 2 లో...

## ఎన్ కౌంటర్ పేరుతో ఆటవిక రాజ్యం : కూనంనేని




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 ప్రజాజ్యోతి:** "భారతదేశం ప్రజాసామ్య రాజ్యం. నేరం చేసినవారిని చట్టపరంగా శిక్షించడం ప్రభుత్వ బాధ్యత. ఎన్కౌంటర్ పేరుతో ప్రజలను శారీరకంగా కొట్టి చంపడం మానవహననం తప్ప మరేం కాదు. ఇటీవల జరుగుతున్న మావోయిస్టుల ఎన్కౌంటర్లలో కూడా ఇదే దృశ్యం కనిపిస్తోంది. ఈ ఘటనలపై స్వతంత్ర న్యాయ విచారణ తప్పనిసరి". అని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం శేషగిరి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఘాటైన విమర్శలు చేశారు. అప్పటి ఆటవిక పాలన, సామాజిక అన్యాయాలు ఉన్న కాలంలోనే నక్సలీజం పుట్టింది. కానీ ఇప్పుడు దేశం ఆధునికత దిశగా సాగుతోందని చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం మళ్లీ అదే ఆటవిక పద్ధతులను తిరిగి తెస్తోంది. అని ఆయన ఎద్దేవా చేశారు. మతం పేరుతో ప్రజలను విభజించడం, ఆకర్షించడం, భయపెట్టడం.. ఇవి ఏవి ప్రజాస్వామ్య ప్రభుత్వ స్వభావం కావని పేర్కొన్నారు. ఇవాళ ప్రజలపై, ముఖ్యంగా ఆదివాసీ ప్రాంతాలపై బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని మండిపడ్డారు. ప్రజలు త్వరలోనే ఈ తీరుకు తగిన బుద్ధి చెబుతారు అని ఆయన హెచ్చరించారు. మావోయిస్టులు 'శాంతి చర్చలకు సిద్ధం' అని కేంద్ర ప్రభుత్వానికి అనేక సార్లు లేఖలు పంపినా బిజెపి స్పందించలేదని తెలిపారు. మన దేశ ప్రజలే అయిన మావోయిస్టులను చంపటం, వారిని శత్రువులుగా చూపించడం సమస్యకు పరిష్కారం కాదు." అని ఆయన బాధ వ్యక్తంచేశారు. మిగిలిన వారిపై కూడా ఇదే తరహా చర్యలు తీసుకునే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన తెలిపారు. దేశంలో ఎన్నికల సందర్భంలో జరుగుతున్న చర్యలపై కూడా సందేహాలు వ్యక్తం చేస్తూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల ప్రక్రియపై సోషల్ ఆడిటింగ్ ఉండాలి. ప్రజాస్వామ్యంలో ప్రతి అడుగు పారదర్శకంగా ఉండాలి." అని అన్నారు. మన దేశం స్వరాజ్యం నుంచి ఆధునికత దిశగా సాగాలి. కానీ కేంద్ర ప్రభుత్వం దేశాన్ని మళ్లీ భయపెట్టి పాలించే దిశగా నెడుతోంది." అని కూనంనేని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి శ్రీనివాస్, జి వీరస్వామి, చంద్ర నరేంద్ర, వంట్టికొండ మల్లికార్జునరావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, వంగా వెంకట్, రత్నకుమారి, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన గ్రామ సేవకుడు-కూరాకుల వెంకన్న.

(మొదటి పేజీ తరువాయి...)

ఒక గ్రామ పెద్ద మనిషిగా,నిత్యం గ్రామంలో ఉన్నటువంటి సమస్యలపై ఒక గ్రామ పౌరుడిగా, శ్రామికుడిగా తన వంతు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు సాయం చేయడంలో ముందుంటారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- **సమస్యపై స్పందించిన కూరాకుల వెంకన్న.**

నాలుగు గ్రామాలు ప్రజాలతో నిత్యం రాధిగా ఉండే ఈ రోడ్డు డంపింగ్ యార్డ్ గా మారడం చాలా బాధాకరమైన విషయం, దీనిపై మున్సిపల్ అధికారులు ఫారెస్ట్ అధికారులు ఎటువంటి స్పందించకపోవడం,ప్రజలు వ్యర్థపదార్థాలతో దుర్వాసనతో అవస్థలు పడుతు, ఈ సమస్యపై ఏ అధికారుకి స్పందించకపోవడంతో,గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు ఈ సమస్యలను నా దృష్టికి తీసుకువచ్చారు.ఇది గ్రామానికి మంచి పనే కాబట్టి నేను తక్షణమే స్పందించి,చెత్త వేస్తున్నటువంటి ప్రదేశలో కాందాకాని ఏర్పాటు చేయించాను,ఇక్కడ మళ్లీ చెత్త వేయకుండా చర్యలు తీసుకునే విధంగా అధికారులు చూడాలి కోరుకుంటున్నాం.



# 'హిడ్మా'లేని దండకారణ్యం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 18, ప్రజాజ్యోతి :** దండకారణ్య అరణ్యాలు హిడ్మా నీడలో దశాబ్దాలుగా వణికాయి. కానీ మంగళవారం జరిగిన ఎన్కౌంటర్ తో ఆ అడవుల్లో నాయకత్వ శూన్యం స్పష్టమైంది. గెరిల్లా యుద్ధానికి రూపకర్తగా, మావోయిస్టు కమాండ్ కు ఆధారస్తంభంగా ఉన్న హిడ్మా మృతి.. ఆ ఉద్యమానికి వ్యూహాత్మక దెబ్బగా మారింది. ఇప్పటికే ఆపరేషన్ కగార్ ఒత్తిడి పెంచగా, కీలక నేతను కోల్పోవడం దండకారణ్యంలో మావోయిస్టు ప్రభావం మరింత బలహీనమవుతున్న సంకేతం. దీంతో అడవుల్లో దశాబ్దాలుగా సాగుతున్న మావోయిస్టు ఉద్యమం ఇక ముగింపు దశకు చేరుకోనుంది. ఛత్తీస్‌గఢ్–తెలంగాణ–ఆంధ్ర సరిహద్దులను కలుపుకుని విస్తరించిన దండకారణ్య అరణ్యం మంగళవారం ఉదయం ఈ కీలక అధ్యాయానికి సాక్ష్యం చెప్పింది. తెల్లవారుజామున మారేడుమిల్లి అరణ్యంలో జరిగిన భారీ ఆపరేషన్ లో పిఎల్జిఎ బెటాలియన్–1 చీఫ్, మావోయిస్టుల అత్యంత వ్యూహాత్మక కమాండర్ మద్వి హిడ్మా 44 (అసలు పేరు సంతోష్) తోపాటు అతడి రెండో భార్య రజక్కా సహా ఆరుగురు మావోయిస్టులు మట్టుబడ్డారనే మట్టుబడ్డారని భద్రతా వర్గాలు ధృవీకరించాయి. దీంతో దశాబ్దాలుగా అరణ్యంలో సాగుతున్న తిరుగుబాటుకు ఇదే పెద్ద ఎదురుదెబ్బగా పలువురు భావిస్తున్నారు. "హిడ్మా మృతి మావోయిస్టు పోరాటం ముగింపా?" అనే ప్రశ్న ఇప్పుడు బస్తర్ నుంచి భద్రాద్రి వరకు గ్రామాల్లో, చెక్ పోస్టుల్లో, అధికారులు – రాజకీయ నాయకుల వర్గాల్లో చర్చకు దారిచూపింది. మంగళవారం ఉదయం 4.30 నుంచి 7.30 వరకు జరిగిన ఆపరేషన్ లో గ్రేహౌండ్స్, డిస్టిక్ రిజర్వ్ గార్డ్స్, సిఆర్పిఎఫ్ ప్రత్యేక దళాలు పాల్గొన్నారు. ప్రాంతం పూర్తిగా పర్వతాలతో నిండి ఉండటంతో గన్ ఫైర్ సుమారు రెండు గంటలపాటు కొనసాగిందని సమాచారం. స్పాట్ లో ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలు, ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసినట్లు అధికారులు వెల్లడించారు. సరిహద్దు గిరిజన గ్రామాల్లో పరిస్థితులను స్థానిక పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి ప్రతీకార దాడులు జరగకుండా హెచ్చరికలు, చెక్ పోస్టులు పెంచినట్లు తెలుస్తోంది.

### ఉద్యమం ఇచ్చిన ఆశలు.. హింస తీసుకొచ్చిన చీకట్లు..

అడవి బతుకుల గుండెలో మావోయిస్టులు ఒకప్పుడు తెచ్చిన మార్పులు చిన్నవి కావు. అటవీ హక్కులు, భూదోపిడీకి వ్యతిరేకంగా మాట చెప్పే నోటికీ అవకాశం లేని గిరిజన ప్రాంతాల్లో మొదటిసారి "నీ స్వరం కూడా శక్తి అవుతుంది" అని ధైర్యం చెప్పింది ఇదే ఉద్యమం. గ్రామాల నుంచి బాధలు విని చర్యలు తీసుకోవడం, క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధత ఇవి ప్రజల్లో వారికి గౌరవం తెచ్చాయి. రాజకీయాలు చేరని చోట వారు ప్రత్యామ్నాయ వ్యవస్థగా కనిపించారు. ప్రజల బాధను అర్థం చేసుకుని, వారి సమస్యలను అధికార యంత్రాంగం ముందు తెచ్చిన పద్ధతి కొంతమందిలో నేటికీ సానుభూతి కలిగించే కోణమే. అయితే సమయం మారేకొద్దీ అదే స్వరంలో హింస ముడిపడింది. ఒకప్పుడు మావోయిస్టుల చేతిలోనూ, పోలీసులు–ప్రభుత్వ యంత్రాంగం చేతిలోనూ రెండు వైపులా వేలాది నిరపరాధులు ప్రాణాలు కోల్పోయారు. ఆ అడవుల మట్టి మీద రక్తం ఎండక ముందే మరో ఘటన జరిగేది. ఆ భయం, ఆ బాధతో తరాల తరబడి జీవించిన ఆదివాసీ పల్లెలు ఇప్పుడు మార్పు కోరుతున్నాయి. దీంతో గ్రామాలు ఖాళీ కావడం, పాఠశాలలు మూతపడి విద్య ఆగిపోవడం, భయంతో రాత్రిళ్లు గ్రామాలే వెలవెలబారడం లాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రధానంగా సర్కారు యంత్రాంగం దూరం కావడంతో ఆరోగ్యం–రోడ్డు వంటి పునాది రంగాలే నిలిచిపోవడంతో అక్కడి ప్రజల్లో కొంత వ్యతిరేకత మొదలైంది. ఇలా ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ఉద్యమం కొంతమేర వారికి భారంగా మారిన వాస్తవాలు కూడా శాస్వత ముద్ర వేసాయి. ఈ రెండు కోణాల మధ్య ప్రజలు చిక్కుకుపోయిన సమాజం నేటికీ ఆ ముడిపాట్లను మోస్తూనే ఉంది.

- **అడవిలో కదిలే నీడ, వ్యూహాల బుర్ర**

పీఎల్జీఏ బెటాలియన్–1 చీఫ్, టాప్ కమాండర్, అత్యంత ప్రాణాంతక దాడుల రూపకర్త పేరొందిన మద్వి హిడ్మా అసలు పేరు సంతోష్. ఇతను అట్టడుగు గిరిజన ప్రాంతమైన పూర్వర్తి (సుక్మా)లో 1981లో జన్మించారు. పరిస్థితుల నేపథ్యంలో అడవి బాట పట్టిన ఇతను.. మోవోయిస్ట్ దళంలోనే అగ్రనేతగా పేరొందాడు. బస్తర్ నుంచి కేంద్ర కమిటీలో చేరిన తొలి, ఏకైక గిరిజన నాయకుడుగా హిడ్మా ఉన్నాడు. అడవి పర్వతాలను మ్యాప్ లా చదివే అవగాహన, ఎప్పుడు ఎక్కడ ఎలా దాడి చేయాలన్నది తెలుసుకునే నైపుణ్యం, ఏజెన్సీల కన్ను మించిపోయే వేగం — ఇవన్నీ అతడిని ఇతరుల కంటే భిన్నంగా నిలబెట్టాయి. అయితే అతను చేసిన ప్రధాన చర్యలు అప్పటి ప్రభుత్వాలను, పోలిస్ దళాలను వణికించాయి. అందులో 2010 దంతేవాడా దాడిలో 76 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు అమరులయ్యారు. 2013 జిరామ్ లోయ ఊచకోతలో కాంగ్రెస్ నాయకులు సహా 27 మంది హతం. 2021 సుక్మా–బీజాపూర్ ఎన్ కౌంటర్ – 22 మంది భద్రతా సిబ్బంది మృతి చెందారు. ఈ మూడు ఘోర ఘటనలు అతడి వ్యూహాలతోనే జరిగినవని ఇన్టెలిజెన్స్ అంచనాలు చెబుతాయి. అందుకే అతడిని "మావోయిస్టుల ఘోస్ట్ కమాండర్"గా గుర్తించారు. రూ.1 కోటి బహుమతి ఉన్న టాప్ లీడర్ మరణం మావోయిస్టు సంస్థకు భారీ నష్టమే.

- **అడవుల్లో కొత్త ప్రశ్న.. ఇక ఎవరు?**

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ తర్వాత అరణ్య పటాలు పూర్తిగా మారిపోయాయి. గత మూడు సంవత్సరాల్లో ఆపరేషన్ కగార్ దండకారణ్యంలో మావోయిస్టుల ప్రాబల్యాన్ని భారీగా తగ్గించింది. అబూజ్మాడ్ కోర్ ఏరియాలో విభజన, నాయకత్వ పోటీలు, దిగువ కేడర్ల అసంతృప్తి, సరుకు సరఫరా సమస్యలు ఇవన్నీ మావోయిస్టు శక్తిని బలహీనపరిచాయి. హిడ్మా మరణం ఈ ప్రభావాన్ని మరింత పెంచే అవకాశం ఉందని అంచనాలు. అతని తర్వాత బెటాలియన్–1లో నాయకత్వ ఖాళీ తీరడం సులభం కాదు. అతడి స్థాయి వ్యూహ నైపుణ్యం ఉన్న నాయకులు అక్కడ పెద్దగా లేరు. దీంతో దళాల్లో అస్థిరత పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. హిడ్మా మృతి అడవుల్లో జరిగిన ఒక షూటౌట్ మాత్రమే కాదు. దశాబ్దాలుగా అరణ్యాన్ని తన నీడలా మార్చుకున్న ఒక కమాండర్ కథకు ముగింపు. ఇది దండకారణ్య తిరుగుబాటు చరిత్రలో కీలక పేజీ మూసివేసిన ఘట్టం.

## త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక

(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు.మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం జిల్లా పర్యటనకు వస్తానని హామీ ఇవ్వగా డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు అని, అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు.దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారు అయినట్లు అయింది,ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశంసీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్ లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

- **దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ**

కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు.300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్ లు,పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

- **మంత్రి తుమ్మల కృషి తోనే సాధ్యమైన ప్రాజెక్ట్**

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలుపుతున్నారు,

- **యువతకు ఉపాధి – జిల్లాకు అభివృద్ధి**

వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు,యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య–పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## ఖైదీల ఉపాధికి ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

500 మందికి ఉపాధి కల్పించామన్నారు. ఖైదీలకు స్వయం ఉపాధి కల్పించడం వలన భవిష్యత్తులో పెడదోవ పట్టకుండా సమాజంలో రాణించేందుకు దోహదపడుతుందన్నారు. జైల్లో మూడేళ్లకు పైబడి ఉన్న ఖైదీలకు స్వయం ఉపాధి కోసం బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని, వారి పిల్లల వివాహాలకు బ్యాంకుల ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందించే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జైలులలో తీసుకువస్తున్న సంస్కరణలతో ఖైదీలలో మార్పు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐజి మురళి, ఖమ్మం జైల్ సూపరిండెంట్ శ్రీధర్, ఇల్లెందు జైలర్ ఎన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్

- ప్రారంభించిన సీఎంఓ కిరణ్ రాజ్ కుమార్





**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 18 ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు మరియు డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు సూచనల మేరకు సింగరేణి సంస్థ ఉద్యోగుల , వారి కుటుంబ సభ్యుల సంక్షేమం లో భాగముగా సింగరేణి లో పనిచేసే రెగ్యులర్ మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, మెడికల్ కార్డ్ హోల్డర్స్ ,వారి 35 సంవత్సరాల పై ఉన్న మహిళా కుటుంబ సభ్యుల కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభా క్యాన్సర్ హాస్పిటల్, వరంగల్ వారిచే సింగరేణి అన్ని ఏరియాలలో నిర్వహించబడే రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ లలో భాగముగా మంగళవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో కార్పొరేట్, కొత్తగూడెం ఏరియాలలోని మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులకు మరియు పదవీ విరమణ పొందిన, సిపిఆర్ఎంఎస్ కార్డుదారులకు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ఏసిఎంఓ (అడ్మిన్) జి.సునీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, విశిష్ట అతిథులుగా ఏసిఎంఓ ఎం.ఉష, ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ అవినాష్ తిప్పని హాజరై హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సంధర్భముగా సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని అందులో భాగముగా ప్రస్తుతం క్యాన్సర్ అనేది ఎక్కువగా వ్యాప్తి చెందుతున్న కారణముగా సింగరేణి వ్యాప్తముగా ఈ రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగుల 35 సంవత్సరాల పై బడిన మహిళా కుటుంబ సభ్యులకు మరియు పదవీ విరమణ పొందిన మరియు సిపిఆర్ ఎంఎస్ కార్డుదారులు సద్వినియోగ పరచుకోవాలని, క్యాన్సర్ లాంటి వ్యాధులను మొదటి దశ లోనే గుర్తించటం వలన తొందరగా ఈ వ్యాధులను జయించవచ్చని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ క్యాన్సర్ బారిన పడకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు ఆహార అలవాట్లపై కూడా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ అవినాష్ తిప్పని రొమ్ము , గర్భాశయ క్యాన్సర్ రావటానికి గల కారణాలు మరియు తీసుకొనవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన ఆహార నియమాలపై మహిళలందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మొత్తం 103 మంది మహిళలకి నిష్ణాతులైన .ప్రతిమ ఆసుపత్రి, వరంగల్ వారి సిబ్బంధి చే వారి సంచార క్యాన్సర్ స్క్రినింగ్ వాహనం లో డిజిటల్ మెమోగ్రఫీ మరియు అల్ట్రాసౌండ్ లాంటి కి ఆరోగ్య పరీక్షలు వారికి నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఏసిఎంఓ(అడ్మిన్) జి. సునీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ లు అవినాష్ తిప్పని, సుమిత తిప్పని, గౌరవ్, మేఘనా రెడ్డి, డివై. పి ఎం పి.బి.అవినాష్, మెయిన్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ లు , వైద్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆలయాలను ప్రభుత్వంలో విలీనం చేయాలి

- అలవాల రాజా మాదిగ



**భద్రాచలం టౌన్, నవంబర్ 18,ప్రజాజ్యోతి:** కార్తీక మాసం సందర్భంగా దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామం లోని చిన్న అరుణాచలం గుడికి వచ్చిన మహిళా భక్తులకు అగ్ని ప్రమాదం జరిగి గాయాలు కావడం బాధాకరం అని, ఈ మధ్యకాలంలో చాలామంది భక్తుల నుంచి భారీగా విరాళాలు సేకరించి ప్రైవేటు ఆలయాలను నడుపుతూ నిబంధనలు పాటించడం లేదని సామాజిక ఉద్యమ నేత అలవాల రాజా మాదిగ అన్నారు. దేవుడిపై ఉన్న భక్తితో ఆలయాలకు భక్తుల వెళుతుంటే ప్రైవేటు ఆలయాల వారు భక్తుల నుండి దోపిడీ చేస్తున్నారని,ప్రైవేట్ ఆలయాలకు భక్తులు అధికంగా రావాలని రకరకాల ప్రయత్నాలు చేస్తూ రాబట్టుకుంటున్నారని అన్నారు .ప్రైవేటు ఆలయాల వారు కోట్లను గడిస్తున్నారని,దేవాదాయ శాఖ ప్రైవేటు ఆలయాలన్నిటిని దేవాదాయ శాఖ ఆధీనంలోనికి తీసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అన్ని నిబంధనలు పాటించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తుందని అన్నారు. దుమ్ముగూడెం మండలం లోని నర్సాపురం గుడిలో జరిగిన ప్రమాదం బాధాకరం అని, మరే భక్తునికి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

## గ్రౌండ్, కమ్యూనిటీ హాల్ లో మెరుగైన వసతులు కల్పించాలి

- ఏరియా జీఎం ను కలిసిన రజాక్...



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 18 – ప్రజాజ్యోతి :** రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ నందు, రామవరం కమ్యూనిటీ హాల్ నందు మెరుగైన వసతులు కల్పించాలని ఉద్యోగులు ఉద్యోగుల కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి విన్నవించారు. రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ నందు వాకింగ్ ట్రాక్, వెహికల్స్ పార్కింగ్ కోసం స్థలం ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్న సందర్భంగా రున్నింగు ట్రాక్ , ఆటలు వీక్షించడానికి గ్యాలరీలు ఏర్పాటు చేయాలని, అదే విధంగారామవరం కమ్యూనిటీ హాల్ నందు బోరింగ్ కు పంపు మోటార్ బిగించాలని, కమ్యూనిటీ హాల్ నందు ఏ /సీలు బిగించాలి, అలాగే పార్కింగ్ స్థలంలో చుట్టూ గోడలపై, సోలార్ మెష్ఏర్పాటు చేయాలి, కమ్యూనిటీ హాల్ ఓపెన్ స్టేజ్ ఎదురుగా ఉన్న స్థలంలో లెవెల్ చేయించి ఫ్లోరింగ్ చేయాలని, కోతుల బెడద ఎక్కువ ఉన్నందున కమ్యూనిటీ హాల్ చుట్టూ ఉన్న గోడలపై సోలార్ మెష్ ఏర్పాటు చేయాలని కోరారు.


## ఘనంగా ప్రారంభమైన సింగరేణి టెన్నిస్ పోటీలు



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 18 – ప్రజాజ్యోతి:** కొత్తగూడెం ప్రగతి మైదాన్ లో సింగరేణి తెలంగాణ రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలు ప్రారంభమైనాయి. భూపాలపల్లి, బెల్లంపల్లి, రామగుండం, కొత్తగూడెం వివిధ ప్రాంతాల నుండి సింగరేణి క్రీడాకారులు పాల్గొన్నారు . ఈ క్రీడలకు ముఖ్యాతిది గా జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగందర్ రెడ్డి పాల్గొన్నారు. టెన్నిస్ టౌనమెంట్ కి విచ్చేసిన క్రీడలారులందరికీ క్రీడా స్ఫూర్తి తో ఈ యొక్క టోర్నమెంట్ దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. ఇంత చక్కటి మైదానం ఏర్పాటుచేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో టెన్నిస్ అట చాలా మంది పిల్లలు నేర్చుకుంటున్నారు,అతి త్వరలో రాష్ట్ర స్థాయి మరియు అల్ ఇండియా స్థాయి టోర్నమెంట్లు మనము ప్రాతినిధ్యం వహించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెన్నిస్ ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, డాక్టర్ కనకరాజు, నానా ఫర్నవీసీ, చలం, సుందరరాజు, రాంబాబు, శేఖర్, బాబర్, సురేష్, కృష్ణారెడ్డి, మురళి, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## జూట్ బ్యాగ్ తయారీ కోర్స్ నేర్చుకునేందుకు దరఖాస్తుల సేకరణ

- ఏరియా జీఎం షాలేం రాజు



**కొత్తగూడెం సింగరేణి నవంబర్ 18 ప్రజాజ్యోతి:** ఎం.ఎస్.ఎం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సింగరేణి సేవా సమితి ద్వారా జూట్ బ్యాగ్ తయారీలో శిక్షణ ఇచ్చేందుకు స్థానిక నిరుద్యోగ మహిళల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు పత్రిక ప్రకటన తెలియజేయడం జరిగింది. 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణకు అర్హత ఆసక్తి కలిగిన జికెఓసీ / వికె కోల్ మైన్స్ పరిసర ప్రభావిత గ్రామాల నిరుద్యోగ మహిళలు తేదీ. 30.11.2025 లోపు దరఖాస్తులను కొత్తగూడెం ఏరియాలోని పర్సనల్ డిపార్ట్మెంట్ నందు ఇవ్వగలరు వారి దరఖాస్తు తో పాటు విద్యార్హత సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు జిరాక్స్, మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేయవలెను. ఈ సందర్భంగా జిఎం మాట్లాడు తూ... ఆసక్తి కలిగిన నిరుద్యోగ కార్మిక కుటుంబ మహిళలు, పరిసర ప్రభావిత గ్రామాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని అన్నారు.

## నిషా ముక్త్ భారత్"లో భాగంగా విద్యార్థులకు అవగాహన

- మత్తుపదార్థాల పై దృఢ సంకల్పంతో విద్యార్థుల ప్రతిజ్ఞ

**ఆళ్ళపల్లి.నవంబర్18.ప్రజాజ్యోతి:** ఆళ్ళపల్లి మండల కేంద్రం లో మంగళవారం "నిషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఇందులో భాగంగా,ఆళ్ళపల్లి పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్, మత్తుపానీయాలు వంటి వ్యసనాల వల్ల కలిగే తీవ్రమైన దుష్పరిణామాలను గురించి(పీహెచ్ సి)డాక్టర్ సమగ్ర అవగాహన కల్పించారు. సమాజానికి హానికరమైన ఈ దురలవాట్లను దూరం చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. ఈ అవగాహన సదస్సు అనంతరం, విద్యార్థులందరూ మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని దృఢ సంకల్పంతో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ రేవంత్, ఎంపీడీఓ. ఎంఇఓ జెడ్పిఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఇంచార్జ్ సూపర్వైజర్ నరేష్, (ఏఎన్ఎం) సుగుణ, డిఇఓ నాగేశ్వరావు వంటి ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మత్తురహిత సమాజ నిర్మాణం కోసం అందరూ కలసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## జేబీఎస్ పాఠశాలను సందర్శించిన కమిషనర్



**ఇల్లందు, నవంబర్ 18, ప్రజాజ్యోతి:** పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత జేబీఎస్ పాఠశాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి అవసరమైన సౌకర్యాలను ప్రధానోపాధ్యాయురాలు లలితను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల క్రీడా మైదానం శుభ్రతగా లేదని, బాత్రూంలను మరమ్మత్తు చేసి శుభ్రం చేయాలని కోరారు. ముఖ్యంగా కోతుల బెడదలను నివారించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు. రాత్రి వేళల్లో పాఠశాలలోకి ప్రవేశించి మద్యం సేవించడం జరుగుతుందని పేర్కొన్నారు. పాఠశాలలో మద్యం సేవిస్తున్న విషయంపై పోలీస్ శాఖ ద్వారా పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కవిత, మున్సిపల్ ఆర్ఐ శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 15 వేల మందితో 'ఎర్రదండు కవాతు' విజయవంతం చేద్దాం

- సిపిఐ జిల్లానేత రేసు ఎల్లయ్య



**ఆళ్ళపల్లి.నవంబర్18.ప్రజాజ్యోతి:**భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జనసేవ దళ్ శిక్షణ శిబిరం ఆళ్లపల్లి మండలంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య మాట్లాడుతూ, ఖమ్మం నడిబొడ్డున నిర్వహించనున్న పార్టీ వందల సంబరాల సభకు దేశం నలుమూలల నుంచి 10 లక్షల మంది కార్యకర్తలు, 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.ఈ సందర్భంగా, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా, దేశంలో సోషలిజం స్థాపన కోసం 15 వేల మంది జనసేన కార్యకర్తలతో 'ఎర్ర దళం కవాత్' నిర్వహిస్తున్నామని ఆయన ప్రకటించారు. యువత చైతన్యవంతంగా పాల్గొని, అమరవీరుల స్ఫూర్తితో ఎర్రజెండాను ముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు.జనసేవ రాష్ట్ర ఇన్స్పెక్టర్ మద్దోజు శ్రవణ్ కుమార్ ఈ శిబిరంలో విజయవంతంగా శిక్షణ అందించారు.ఈ కార్యక్రమాన్ని మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా సమితి సభ్యులు గోగ్గల కృష్ణ, మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, ఎస్.కె రహీం.దీకొండమల్లేష్, గుంతోజు శివ, మద్దెల వెంకటేశ్వర్లు, నరెడ్ల శివ, కందిమల్ల రాజు, కుంట సహదేవ్, గొగ్గల లక్ష్మి, తాళ్లపల్లి వినయ్, ముజీబ్, పూణెం లక్ష్మీనారాయణ, వజ్జ శేఖర్, తాళ్లపల్లి సాయన్న, శ్రీను, వజ్జ చిరంజీవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రామాలయంలో బంపర్ ఆఫరట

- ఐదు కేజీల చెక్కర పొంగలికి డబ్బులు కడితే 36 కేజీలిచ్చారు
- ఎస్పీఎఫ్ సిబ్బంది తనిఖీలో బయటపడిన వైనం



**భద్రాచలం, నవంబర్ 18,ప్రజాజ్యోతి :**భద్రాచలం రామాలయంలో కొత్త సంప్రదాయం మొదలైనట్లు తెలుస్తోంది. అవినీతి మరకలు, నిర్లక్ష్యపు పనితీరుతో వార్తల్లో ఉండే రామాలయంలో మంగళవారం మళ్లీ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. ఓ రామ భక్తుడు తనకు ఐదు కేజీల చెక్కర పొంగలి కావాలని రూ.2 వేలు చెల్లిస్తే 36 చిక్కర పొంగలి తీసుకెళ్లిన సంఘటన ఆలయంలో విధి నిర్వహణలో ఉన్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది తనిఖీల్లో బయటపడింది. దీంతో ఈ విషయం బహిర్గతం కావడంతో వంటశాలలో పని చేసే సిబ్బందిని ఈ విషయమై విచారించినట్లు తెలిసింది. వారు సైతం ఈ పొరపాటు ఎలా జరిగిందో తెలియడం లేదని వివరణ ఇచ్చినట్లు వినికిడి. సాధారణంగా కేజీ చెక్కరి పొంగలికి భక్తులు రూ.400 చెల్లించాలి. కాని పొరపాటు జరిగితే ఐదు కేజీల దిట్టంకు పది కేజీలు, లేక 15 కేజీలు ఇస్తారేమో కాని ఏకంగా రూ.14,400 విలువ చేసే 36 కేజీల చెక్కరపొంగలి ఎలా ఇస్తారని పలువురు భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం కాస్త సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం సాగింది. ఐదు కేజీల చెక్కర పొంగలికి డబ్బులు కట్టండి... 36 కేజీలు తీసుకెళ్లండి, రామాలయంలో బంపర్ ఆఫర్ అంటూ ప్రచారం సాగింది. దీంతో దేవస్థానం ఈవో దామోదర్‌రావు పరిస్థితిని చక్కదిద్దేందుకు రంగంలోకి దిగారు. ఈ సమయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భక్తుడు చెక్కర పొంగలి కావాలని నగదు చెల్లించగా అందుకు అనుగుణంగనే వంటశాల సిబ్బంది తయారు చేసి ఇచ్చారని, ఎస్పీఎఫ్ సిబ్బంది తనిఖీ, విచారణ సమయంలో సైతం ఈ విషయం సరిపోలినట్లు పేర్కొన్నారు.

# నేడు జైళ్లశాఖ డీజీ సౌమ్యా మిశ్ర భద్రాచలం రాక

- సబ్‌జైల్లో అగర్‌బత్తీల తయారీ యూనిట్‌ను ప్రారంభించనున్న డీజీ

**భద్రాచలం, నవంబర్ 18,ప్రజాజ్యోతి :**రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా నేడు భద్రాచలం రానున్నారు. ఈ సందర్భంగా ఆమె భద్రాచలంలోని ప్రత్యేక సబ్‌జైల్లో అగర్‌బత్తీల తయారీ యూనిట్‌ను ప్రారంభించనున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంతో పాటు ఇతర ఆలయాల్లో వినియోగించిన పుష్పాలతో మూలికా అగర్‌బత్తి తయారీని ఖైదీలతో చేపట్టనున్నారు. దీని ద్వారా ఖైదీలకు ఆర్థిక లబ్ధితో పాటు జైలుశిక్ష అనంతరం బయటకు వెళితే ఉపాధి లభిస్తుందని సబ్‌జైలు అధికారలు పేర్కొంటున్నారు. అలాగే ఇక్కడ తయారు చేసిన అగర్‌బత్తీలను వివిధ అవుట్‌లెట్‌లల విక్రయాలు చేపట్టనున్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయములో ప్రాచీన యోగా దినచర్య కార్యక్రమం

- దైనందిన జీవితంలో యోగా భాగం కావాలి
- డైరక్టర్ ఎం.తిరుమల రావు



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 18 ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలో పని చేసే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కోసం హైదరాబాద్ యోగా గురువు షణ్ముక శివచంద్ర చే సింగరేణి వ్యాప్తముగా నిర్వహించే "ప్రాచీన యోగా దినచర్య" కార్యక్రమం "మిషన్ హెల్తి సింగరేణి" కార్యక్రమాన్ని మనగలవారం ప్రారంబించారు. ఉదయం 9.30 గంటలకు సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డిలో నిర్వహించడం జరిగింది. జిఎం(హెచ్ఆర్‌డి) ఆర్.విజయ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంస్థ డైరక్టర్(ఈఅండ్ఎం) ఎం.తిరుమలరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. ముందుగా యోగా శాస్త్రీయ పరిశోధన లో 15 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం గల యోగా గురువు షణ్ముక శివ చంద్ర ఈ అవహాగానా కార్యక్రమంలో యోగా వలన కలిగే ఫలితాలు ఆరోగ్య పరిరక్షణ కొరకు తీసుకోవలసిన చిన్న పాటి సూక్ష్మవ్యాయామాల తో జబ్బుల నివారణ మరియు పురాతన యోగ జీవన శైలి పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం డైరక్టర్ ఎం.తిరుమల రావు గారు మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయముగా మన ఛైర్మన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ సంస్థ వ్యాప్తముగా నిర్వహించాలనే ఆదేశాలమేరకు సంస్థ వ్యాప్తముగా ఈ ప్రాచీన యోగా దినచర్య కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని, ఉద్యోగులు అందరూ ఆరోగ్యం గా ఉంటేనే సంస్థ ఆరోగ్యం గా ఉంటుంది అని త ద్వారా సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని, ఈ యోగాని దైనందిన జీవితం లో ఒక భాగం చేసుకొని ఆచరణ చేయటం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యంతోపాటు పని సామర్థ్యం మెరుగవుతుందని, తద్వారా ఉద్యోగుల కుటుంబాలకు, కంపెనీకి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం( హెచ్ఆర్‌డి )ఆర్.విజయ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం లో డైరక్టర్(ఈ&ఎం) ఎం.తిరుమల రావు, గుర్తింపు సంఘం (ఏఐటి యూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) ఎస్.పీతాంబర రా వు, సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ ఆర్. కేశవ రావు, జిఎం (ఈ&ఎం) సిహెచ్‌పి ఎస్.వి.రామమూర్తి, డిజిఎం(పర్సనల్) లు బి.శివకేశవ రా వు, ముకుంద సత్యనారాయణ, డివై. పిఎం (హెచ్ఆర్‌డి) కే.మైత్రేయ బం ధు, కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, హెచ్ఆర్‌డి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అతి త్వరలో ఓసి పూసపల్లి ప్రారంభం

- ఇల్లందు భవిష్యత్తుకు అధికారులు, యూనియన్స్ సహకారం అవసరం
- జెకె5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ టెండర్లను సిద్ధం చేయాలని జియంకు సూచన



**ఇల్లందు, నవంబర్ 18, ప్రజాజ్యోతి:** సాధ్యమైనంత త్వరలో ఇల్లందు జేకే 5 పొడగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి) ఓసి ప్రారంభం కానుందని డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కె వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఇల్లందులో పర్యటించిన ఆయన మాట్లాడుతూ ఓసికి సంబంధించిన సివిల్ ఇతరత్రా సౌకర్యాలు సదుపాయాల పనులు త్వరితగతన పూర్తి చేసుకోవాలని సివిల్ అధికారులకు సూచించారు. పూసపల్లి ఓసికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను వారం రోజులలో పూర్తి చేసి టెండర్లు దాఖలు చేయాలని జియం కృష్ణయ్యను కోరారు. రెండేళ్ల క్రితం టెండర్ దక్కించుకున్న వారికి సకాలంలో అనుకున్న స్థాయిలో పనులు పూర్తి చేయకపోవడం మూలాన వారు వెనక్కి వెళ్లిపోయారని, దీని దృష్ట్యా పనులను వేగవంతంగా అవసరమైన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇల్లందు భవిష్యత్తుకు కార్మికులు ఉద్యోగస్తులతో పాటు యూనియన్ నాయకులు సైతం సహకరించాలని కోరారు. సింగరేణి స్థలాలను ఆక్రమించి ఈ స్థలాలు మావేనని పోరాటాలు చేసే వారికి సహకరించవద్దని సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణ కోసం అధికారులు చేస్తున్న కృషికి సిబ్బంది ఇతర అధికారులు కార్మిక సంఘ నాయకులు మద్దతుగా నిలుస్తేనే సంస్థ మనుగడ సాధ్యమవుతుందన్నారు. అందరి సమిష్టి కృషితో ఇల్లందు భవిష్యత్తు పునరావృతం కానుందని దీని కనుగుణంగా పనులు వేగవంతంగా పూర్తి చేసుకుంటే ఇక్కడ నుండి బదిలీపై వెళ్లిన కార్మికులు తిరిగి ఇదే ప్రాంతానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. బొగ్గు నాణ్యత వల్ల సంస్థ కొంత ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని తెలిపారు. ఇల్లందు ఏరియాకు ఎలాంటి డోకా ఉండదని స్పష్టం చేశారు.

# డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి



**ఇల్లందు, నవంబర్ 18, ప్రజాజ్యోతి:** డ్రగ్స్ మహమ్మారి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ మహమ్మారి విపరీతంగా పెరగడం జరిగిందని, దానికి బానిసై జీవితాలను అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకారం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వేదికపై పాల్వంచ ఆణిముత్యం అబ్దుల్ నోమాన్‌కు గౌరవం





**పాల్వంచ(టౌన్),నవంబర్ 18(ప్రజా జ్యోతి):**పాల్వంచ ప్రాంతానికి చెందిన చిన్నారి యోధ కళల విద్యార్థి అబ్దుల్ నోమాన్ అంతర్జాతీయ స్థాయిలో మెరిసి విశేష గుర్తింపు సాధించాడు.ప్రపంచ కరాటే సమాఖ్య ఇంగ్లాండ్ గుర్తించిన వండర్ కిడ్ పురస్కారం 2025 ను నోమాన్ అందుకోవడం స్థానికంగా సంబరాలకు కారణమైంది.ఎక్స్ట్రీమ్ యోధ కళల సంస్థలో శిక్షణ పొందుతున్న నోమాన్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేయడంలో అతని అసాధారణ ప్రతిభ, ఆకర్షణీయ ప్రదర్శన,క్రమశిక్షణ, సృజనాత్మకత ప్రధాన పాత్ర పోషించాయి. నోమాన్ ఈ స్థాయి విజయాన్ని సాధించేందుకు శిక్షణ అందించిన ఎక్స్ట్రీమ్ యోధ కళల సంస్థ అధినేత కోనే సూరిబాబు చూపిన మార్గదర్శకత్వం ఎంతో తోడ్పడింది.నోమాన్ చదువుతున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రతినిధి ఎం.కృష్ణ అతన్ని అభినందిస్తూ,చిన్న వయసులోనే అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకోవడం ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నాడు.ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన ఎం.మల్లికార్జున్ రావు కూడా నోమాన్‌ను అభినందించాడు.అంతర్జాతీయ స్థాయిలో కుమారుడు ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడం తమకు అపార గర్వకారణమని నోమాన్ తండ్రి అబ్దుల్ రెహమాన్,తల్లి ఆయేషా పిరదోస్ తెలిపారు.తన కృషి,పట్టుదలతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.పాల్వంచ నుండి ప్రపంచ వేదికపై ప్రకాశిస్తున్న అబ్దుల్ నోమాన్ భవిష్యత్తులో ఇంకా ఎన్నో రికార్డులు సృష్టించాలన్నది అందరి ఆకాంక్ష.

# మాదక ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ



**బూర్గంపహాడ్, నవంబర్18 (ప్రజా జ్యోతి):**బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్‌మాస్టర్ లక్ష్మణరావు అధ్యక్షతన మాదక ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఎం లక్ష్మణరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలగాలని.. జీవనశైలిని చక్కగా ఏర్పరచుకోవాలన్నారు.విద్యార్థులు ఎవరి ప్రలోభాలకు లోనుకాకుండా,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.పాఠశాల స్థాయి నుండి మాదక ద్రవ్యాల వ్యతిరేక ఉద్యమాన్ని బలంగా కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.మాదక ద్రవ్యాలు వాడడం వల్ల ఏర్పడే దుష్ఫలితాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జల్ సంచయ్ జన్ భాగీదారీ జాతీయ అవార్డును సాధించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 18, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీటి సంరక్షణలో సాధించిన విశేషఫలితాలకు గానూ ప్రతిష్ఠాత్మక 'జల్ సంచయ్–జన్ భాగీదారీ' జాతీయ అవార్డును కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, డీఆర్డీవో విద్యా చందన తో కలసి మంగళవారం న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యం, శాఖల సమన్వయంతో 29,103 నీటి సంరక్షణ పనులు పూర్తి చేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయస్థాయి మూడో జోన్‌లో కేటగిరీ–3లో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించింది. ఈ విజయానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చిన ప్రజల భాగస్వామ్యం, గ్రామస్థాయి సంస్థల చురుకుదనం, శాఖల సమన్వయం కారణంగానే ఈ జాతీయ అవార్డు సాధ్యమైందని ,జల్ సంచయ్–జన్ భాగీదారీ కార్యక్రమం కేవలం ప్రభుత్వ ప్రాజెక్ట్ కాకుండా, నీటి విలువపై ప్రజల్లో అవగాహన పెంచిన సామూహిక జల సంరక్షణ ఉద్యమంగా మారిందన్నారు,జిల్లాలో చేపట్టిన జల సంరక్షణ పనులు భూగర్భ జలాల పెంపు, చెరువులు–వాగుల పునరుద్ధరణ, వ్యవసాయ నీటి భద్రతను గణనీయంగా మెరుగుపరిచాయి అని పేర్కొన్నారు.ముఖ్యంగా ఇంకుడు గుంతల త్రవ్వకాన్ని భారీ ఎత్తున చేపట్టడం ద్వారా వర్షపు నీరు వృథాగా కాకుండా భూగర్భ జలాలుగా మారేందుకు, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రోడ్ల పక్కన నీరు నిల్వ అయ్యే ప్రదేశాలు, గ్రామ స్థాయి సంస్థల వద్ద ఇంకుడు గుంతలను విస్తృతంగా ఏర్పాటు చేశాము అని తెలిపారు.ఈ ఇంకుడు గుంతలు వర్షపు నీటిని నేలలోకి వెళ్లి, గ్రామాల్లో నీటి లభ్యతను పెంచడంలో, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి అని ,శాఖలన్నీ సమన్వయంతో పనిచేయడం, గ్రామస్థాయి ప్రజల అంకితభావం ఈ విజయానికి ప్రధాన కారణం. భవిష్యత్తులో కూడా చెరువుల పునరుద్ధరణ, వాగుల అభివృద్ధి, వర్షపు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలను మరింత వేగవంతం చేస్తాము అని కలెక్టర్ అన్నారు. డీఆర్డీవో విద్యా చందన మాట్లాడుతూగ్రామస్థాయిలో నీటి సంరక్షణపై విస్తృత అవగాహన, పనుల నాణ్యత, శాఖల సమన్వయం కలిసి జాతీయస్థాయి గుర్తింపుకు దోహదపడ్డాయ నీ ,ఈ విజయం మొత్తం జిల్లా బృందం కృషికి ప్రతీక అని తెలిపారు.

## దళారుల చేతిలో మోసపోకూడదు



**బూర్గంపహాడ్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి ):** రైతులు దళారుల చేతిలో మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండలంలోని మోరంపల్లి బంజర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లను ఆయన ప్రారంభించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం మండలంలోని గౌతమిపురం,బూర్గంపహాడ్ నాగినేని పోలు రెడ్డిపాలెం గ్రామాల్లో సుమారు 16లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ తాతారావు, తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఏవో శంకర్,ఎంపీఓ సునీల్ శర్మ, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి,నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి,మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి,భజన సతీష్,చల్లా వెంకటనారాయణ,ప్రసాద్,యూత్ నాయకులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వనవాసి పరిషత్ కు రగ్గుల వితరణ





**చర్ల, నవంబర్ 18 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం వనవాసి కళ్యాణ పరిషత్ కు చర్లకు చెందిన వస్త్ర వ్యాపారి గాదంశెట్టి నర్సింహారావు – ప్రసన్న లక్ష్మి దంపతుల కుమార్తె, సాఫ్ట్ వేర్ ఉద్యోగిని లక్ష్మి నర్సింహ దివిత జన్మదినం సందర్భంగా వనవాసీ కొమరం భీం విద్యార్ధి నిలయ విద్యార్థులకు రగ్గులు, స్వీట్స్, పండ్లు, కార అందచేసారు. మంగళవారం స్ధానిక విద్యార్ధి నిలయంలో నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సింహారావు మాట్లాడుతూ గాదంశెట్టి నర్సింహారావు – లక్ష్మి ప్రసన్న దంపతులతో పాటు వారి కుమారుడు, అమెరికా లో సాఫ్ట్ వేర్ ఉద్యోగి నరసింహ దేవ, కుమార్తె దివితలు సేవా గుణం కలవారని ప్రశంసించారు. గత కొన్నేల్లుగా ఇక్కడి విద్యార్ధుల అవసరాలు, నిలయం కు కావాల్సిన వస్తువులను అందచేసి దాతృత్వం చాటుకున్నారని అన్నారు. గత ఏడాది నర్సింహదేవా మొదటి వేతనంను అందించి బీరువా, కిటికీ గ్రిల్స్, మూడు క్వింటాల్ల బియ్యం, విద్యార్ధులకు పరుపులను అందచేసిన విషయాన్ని గుర్తుచేసారు. అదే బాటలో కుమార్తె పయనించి నేడు ఆమె జన్మదినం సందర్భంగా రగ్గులను అందించడం హర్షనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇదే మార్గాన పయనించి పేద విద్యార్ధుల చదువులకు సహకరించి వారి ఉన్నతిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్ధులు దాతల సహకారంకు అనుగుణంగా నమ్మకాన్ని వమ్ముచేయకుండా విద్యనభ్యసించి జీవితంలో స్దిరపడాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, గాదంశెట్టి నర్సింహారావు పాల్గొన్నారు.ఐశ్వర్య మహిళా శక్తి ఆద్వర్యంలో భోజన ఏర్పాటు సేవా కార్యక్రమాలతో గుర్తింపు తెచ్చుకున్న మండలంలోని తేగడ ఐశ్వర్య మహిళా శక్తి ఆద్వర్యంలో వనవాసీ కొమరం భీం విద్యార్ధులకు మంగళవారం భోజన ఏర్పాట్లు చేసారు. కార్యక్రమంలో జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, మద్ది లక్ష్మి నరసింహారెడ్డి, ఐశ్వర్య మహిళా శక్తి సభ్యులు పాల్గొన్నారు.

## భద్రాద్రి నూతన ఆర్టీవోగా భూషిత్ రెడ్డి



**కొత్తగూడెం,(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఆర వోగా పోదుగుల భూషిత్ రెడ్డి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గ తంలో సెంటర్ గవర్నమెంట్ లో ఇన్క మ్ టాక్స్ ఇన్స్పెక్టర్ గా పని చేశారు. గ్రూ పు 1లో విజ యం సాధించి, రోడ్డు రవాణా శాఖలో ఉద్యోగం పొందారు,మొదటి పో స్టింగ్ భద్రాద్రి కొత్తగూడెం జి ల్లా ఆర్టీవోగా నియమితులయ్యారు. ఎంవిఐలు వెం కటరమణ, మనోహర్, నిర్మల, ఎఎంవిఐ రాంబాబు ఆర్టీవో భూషిత్ రెడ్డిని సన్మా నించి శుభాకాంక్షలు తె లిపారు. ఆర్టీవో కార్యాలయ సిబ్బంది సంజీవ్, కృష్ణ, వీరారెడ్డి, రాజశేఖర్, విజయలక్ష్మి,రవి,నవీన్, ప్రవీణ్, క్రాంతి, సాంబ, శివ పాల్గొన్నారు.

## జేఏసీ బలోపేతానికి యువశక్తి

- నూతన కో కన్వీనర్ల నియామకం

**చుంచుపల్లి, నవంబర్ 18, ప్రజాజ్యోతి :** "బంజారా సంఘాల జేఏసీని జిల్లా వ్యాప్తంగా శక్తివంతం చేయడానికి యువత ముందుకు రావాలి" అని జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ తెలిపారు. విద్యానగర్ కాలనీలో మంగళవారం జరిగిన జేఏసీ సమావేశంలో ఆయన కొత్తగా నియమితులైన కో–కన్వీనర్లకు నియామక పత్రాలు అందజేశారు. యువత నుండి ధరావత్ కబీర్ దాస్, జాటోత్ భరత్, భూక్యా రాంబాబు కో–కన్వీనర్లుగా, దివ్యాంగుల విభాగం నుండి భూక్యా రాములు, ధరావత్ కాశీరాంలను బాధ్యతలకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. జేఏసీ విస్తరణలో భాగంగా మరింత బలమైన జిల్లా కమిటీ నిర్మాణం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ధరావత్ కాన్సిరాం, మూడ్ జయరాం చౌహాన్, ట్రెజరర్ బానోతు రమేష్ నాయక్, జిల్లా కో–కన్వీనర్లు లావుడియా సత్యనారాయణ, మాలోత్ శివ నాయక్, గుగులోత్ శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ మూడ్ చిట్టిబాబు చౌహాన్, మాజీ సర్పంచ్ లావుడియా కిషన్ నాయక్, మాలోత్ మంగ్యా, మాలోత్ రవి, బానోత్ అమృరు, బానోత్ రవి, భూక్య శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్న రైతులు



**ఇల్లెందు, నవంబర్ 18, ప్రజాజ్యోతి:** అరుకాలం కష్టపడి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి, మొక్కజొన్న తదితర పంటలు వర్షాలు వల్ల తడవడంతో రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని తెలిపారు. కెసిఆర్ పాలనలో రైతును రాజుగా చేశారని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతోపాటుగా రైతులకు రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను అందించారని తెలిపారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడంలో గిట్టుబాటు ధరలు అందించడంలో విఫలమైందని దీంతో దళారులు రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టు డిపిఆర్ పూర్తయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడంలో విఫలమైందని, ముగ్గురు మంత్రులు ఉన్నా ఫలితం లేదని విమర్శించారు. గ్రామాల్లో పాలన వ్యవస్థ లేకపోవడంతో నిధులు లేక కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిధులలేమితో అప్పుల పాలవుతున్నారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనను వైఫల్యాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ఎండగడతామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు సిలివేరు సత్యనారాయణ, దేవిలాల్ నాయక్, శీలం రమేష్, జెకె శ్రీనివాస్, ఖమ్మంపాటి రేణుక, నెమలి ధనలక్ష్మి, దాస్యం ప్రమోద్, భూక్య సురేష్‌నాయక్, కాసాని హరిప్రసాద్, చీమల సుజాత, తోట లలిత శారద, గిన్నారపు రాజేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య కల్యాణం



**భద్రాచలం, నవంబర్ 18,ప్రజాజ్యోతి :** నెల్లూరు జిల్లా కోదండ రామాపురం గ్రామంలో మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. శ్రీరామరథంలో తీసుకెళ్లిన ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైదికపై ఆసీనులను చేసి కల్యాణ కార్యక్రమంను నిర్వహించే వైదిక సిబ్బంది నిర్వహించారు. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనం గావించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భద్రాద్రి రామాలయ సిబ్బంది పాల్గొన్నారు.